www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి : 02 | సంచిక : 26 | మంగళవారం 27 - 05 - 2025 | ఎడిటర్ : పి. జయరాం | పేజీలు : 8 | వెల : 4

## గజ్వేల్ డివిజన్ నూతన ఏసిపి గా పదవీ బాధ్యతలు చేపట్టిన కె. నర్సింలు



3

## ఆ ఫొటోలు చూస్తేనే రక్తం మరిగిపోతుంది

### పేదరిక నిర్మూలన, వికసిత భారత్ నిర్మాణమే తమ ధ్యేయమని స్పష్టీకరణ




తొలిఅడుగు, డెస్క్ : దేశ విభజన సమయం నుంచి పాకిస్థాన్ ఏకైక లక్ష్యం భారత్‌తో శత్రుత్వమేనని, అయితే భారతదేశం మాత్రం పేదరిక నిర్మూలన, దేశాభివృద్ధికే ప్రాధాన్యత ఇస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. గుజరాత్‌లోని దహోద్‌లో సోమవారం జరిగిన ఓ సభలో ఆయన మాట్లాడుతూ, పహల్గామ్ దాడి అనంతరం భారత సాయుధ బలగాలు చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' విజయాన్ని గుర్తుచేస్తూ ఉగ్రవాదంపై తమ ప్రభుత్వ కఠిన వైఖరిని మరోసారి నొక్కిచెప్పారు. ఇదే పర్యటనలో భాగంగా రూ.24,000 కోట్ల విలువైన పలు

2లో..

## దేశంలో 1000 దాటిన కరోనా కేసులు

### క్యాన్సర్ రోగులు, రోగనిరోధక శక్తి తక్కువ ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలి



తొలిఅడుగు, న్యూఢిల్లీ : భారతదేశంలో కరోనా వైరస్ కేసులు మళ్లీ పెరుగుతుండటంతో ప్రజల్లో కొంత ఆందోళన నెలకొంది. గత వారం రోజులుగా కేరళ, మహారాష్ట్ర, ఢిల్లీ, గుజరాత్, తమిళనాడు, కర్ణాటక వంటి పలు రాష్ట్రాల్లో కొత్త కేసులు నమోదవుతున్నాయి. దేశంలో పాజిటివ్ కేసుల సంఖ్య వెయ్యి దాటింది. ఈ నేపథ్యంలో, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్

2లో..

# కొలిక్కొచ్చిన కేబినెట్ విస్తరణ



- మంత్రివర్గ విస్తరణ, పీసీసీ కార్యవర్గంపై కసరత్తు
- జిల్లాల వారీగా పేర్లు ఖరారు.. రాహుల్,ఖర్గే ఆమోదమే తరువాయి!
- తెలంగాణలో మంత్రి వర్గ విస్తరణపై తుది నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది.
- ఈ అంశాలపై సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలో కేసీ వేణుగోపాల్‌తో భేటీ

తొలిఅడుగు, హైదరాబాద్ : తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కావొస్తున్న ఇప్పటికీ ఇంకా కేబినెట్ విస్తరణ చేయలేదు. దీంతో పార్టీలోని పలువురు ఎమ్మెల్యేలు మంత్రి పదవుల కోసం ఆశగా ఎదురుచూ స్తున్నారు. అయితే ప్రస్తుతం కేబినెట్‌లో ఆరు మంత్రి పదవులు ఖాళీగా ఉండగా.. వాటి కోసం పోటీ కూడా గట్టిగానే ఉంది.ఈ క్రమంలో తాజాగా కేబినెట్ కూర్పుపై కాంగ్రెస్ హైకమాండ్ దృష్టి సారించింది. ఈ నేపథ్యంలో తెలంగాణ కాంగ్రెస్ ముఖ్య నేతలను ఢిల్లీకి రావాలని పిలుపునిచ్చింది. ఇక హైకమాండ్ పిలుపుతో సీఎం రేవంత్ రెడ్డితో పాటు తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, తదితర తెలంగాణ కాంగ్రెస్ నాయకులు ఢిల్లీ వెళ్లారు.ఈ క్రమంలోనే సీఎం రేవంత్ రెడ్డి, మహేష్ కుమార్ గౌడ్ నిన్న ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో సమావేశమయ్యారు.ఈ సమావేశంలో మంత్రివర్గ విస్తరణ, పీసీసీ కార్యవర్గ కూర్పుపై చర్చలు జరిపారు. అయితే ఈ చర్చల్లో మంత్రివర్గ విస్తరణపై చర్చలు కొలిక్కి రాగా.. పిసిసి కార్యవర్గ కూర్పు పై మాత్రం ఇంకా స్పష్టత రానట్టు తెలుస్తోంది. అయితే ఎమ్మెల్యేల నుంచి వచ్చిన వినతులను సీఎం రేవంత్ రెడ్డి అధిష్టానం దృష్టికి తీసుకెళ్లగా వాటిని పరిశీలించిన అధిష్టానం సామాజికవర్గం, జిల్లాల వారీగా పేర్లను ఎంపిక చేసినట్టు సమాచారం. అయితే ఈ జాబితాను ఇవాళ మధ్యాహ్నం సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అగ్రనాయకులు ఖర్గే, రాహుల్, కేసి వేణుగోపాల్ దృష్టికి తీసుకెళ్లనున్నారు. ఈ సమావేశం తర్వాత మంత్రివర్గంలోని పేర్లను అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. అయితే, కేబినెట్ విస్తరణ కొలిక్కి వచ్చినా పిసిసి కార్యవర్గంపై మాత్రం ఇంకా

2లో..



### సముద్ర తీరంలో

## డేంజర్ బెల్...!

తొలిఅడుగు, ఇంటర్నెట్ డెస్క్: కేరళ కోచి తీరంలో రెడ్ అలర్ట్. అక్కడి సముద్ర జలాలు విషతుల్యం కాబోతున్నాయి. సముద్ర జీవుల మనుగడే ప్రశ్నార్థకం కాబోతోంది. కారణం..ఓ ఓడ. శనివారం సాయంత్రం లెబీరియాకు చెందిన ఓభారీ నౌక మునిగిపోయింది. ఆనౌకలో ఉన్న కంటైనర్లన్నీ సముద్రంలో మునిగి పోయాయి. ఇప్పుడు ఆందోళన మునిగిన

2లో..



### వాతావరణ శాఖ

## హెచ్చరిక

తొలిఅడుగు, హైదరాబాద్ : హైదరాబాద్ వాతావరణ శాఖ తెలంగాణ ప్రజలకు హెచ్చరికలు జారీ చేసింది. రానున్న మూడు రోజుల్లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అతి భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. 27,28,29 తేదీల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఉత్తర తెలంగాణపై ద్రోణి కొనసాగుతున్న నేపథ్యంలో సోమవారం నుంచి గురువారం వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, వరంగల్, ఖమ్మం జిల్లాల్లో పలుచోట్ల భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. సోమవారం వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి,

2లో..


## ప్రభుత్వాలు చొరవ తీసుకోవాలి



### ఎన్‌కౌంటర్ మృతుల పార్థివదేహాలను వెంటనే బంధువులకు అప్పగించాలి

తొలిఅడుగు, హైదరాబాద్ : చత్తీస్‌గఢ్ అబూజ్‌మడ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన వారి పార్థివదేహాలను వెంటనే బంధువులకు అప్పగించాలని కేంద్రం, చత్తీస్‌గఢ్‌ప్రభుత్వాలను మానవ హక్కుల వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. వేదిక ఉభయ రాష్ట్రాల సమన్వయ కమిటీ సభ్యుడు ఎస్. జీవన్ కుమార్, రాష్ట్ర అధ్యక్షుడు ఆత్రం భుజంగరావు, ప్రధాన కార్యదర్శి డా. ఎస్. తిరుపతయ్య సోమవారం ఒక ప్రకటన చేస్తూ ఎన్‌కౌంటర్‌లో మరణించిన అగ్రనేత నంబాల కేశవరావుతోపాటు తెలుగు రాష్ట్రాలకు చెందిన సజ్జ వెంకట

2లో..





## విద్యుత్ కార్మికులకు రూ.కోటి ప్రమాద బీమా

### - దేశ చరిత్రలోనే తొలిసారన్న డిప్యూటీ సీఎం భట్టి!

తొలిఅడుగు, హైదరాబాద్ : తెలంగాణలోని విద్యుత్ శాఖలో పనిచేస్తున్న కార్మికులు కోసం రాష్ట్ర ప్రభుత్వం కొత్త బీమా పథకాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ పథకం కింద, విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయిన విద్యుత్ కార్మికుల కుటుంబాలకు రూ. 1 కోటి బీమా మొత్తం అందించబడుతుంది. ఈ క్రమంలోనే ఎన్‌పీడీసీఎల్‌లో విధులు నిర్వహిస్తూ ప్రాణాలు కోల్పోయిన జోగు నరేశ్ కుటుంబానికి ఈ పథకం కింద రూ. 1 కోటి చెక్కు అందజేయడంతో పాటు, ఆయన భార్యకు కారుణ్య నియామకం ఉత్తర్వులు జారీ చేశారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ శాఖలో విధులు నిర్వహిస్తూ ప్రాణాలు కోల్పోయిన

2లో..

### ఫార్ములా-ఈ కేసులో

## కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు!



తొలిఅడుగు, హైదరాబాద్ : ఫార్ములా ఈ కేసులో కేటీఆర్‌కు ఏసీబీ నోటీసు ఇచ్చింది. ఈనెల 28న విచారణకు హాజరు కావాలని నోటీసులో పేర్కొంది.

2లో..

3 మంగళవారం 27 - 05 - 2025 హైదరాబాద్ తొలిఅడుగు తెలుగు దిన పత్రిక

# మణుగూరులో కూడా నిరుద్యోగ యువతకు ఉపాధి జాబ్ మేళా నిర్వహించాలి ఎమ్మెల్యే చొరవ చూపాలి

– ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో పినపాక శాసనసభ్యుడు పాయంవెంకటేశ్వర్లుకి వినతి



తొలిఅడిగు, మణుగూరు, మే 26 : మణుగూరులో సింగరేణి సహకారంతో నిరుద్యోగ యువతకు ఉపాధి జాబ్ మేళా నిర్వహించాలని దీనికై ఎమ్మెల్యే చొరవ చోపాలని కోరుతూ సోమవారం ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో పినపాక శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లుకి వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు మణుగూరు ఏరియా అధ్యక్షుడు అంగోత్ మంగీలాల్ మాట్లాడారు. అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అన్నారు పెద్దలు నిరుద్యోగులకు ఉపాధి దొరికితే వారికి వారి కుటుంబానికి జీవితాంతం అన్నదానం చేసినట్లే ఈ కాన్సెప్ట్ తో సింగరేణి సి ఎం డి ఎం బలరాం (ఐఆర్ఎస్) ప్రభుత్వ సహకారంతో ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క చొరవతో, ఆర్జీ– 1 జిఎం డి లలిత్ కుమార్ ప్రత్యేక కృషితో సింగరేణి ఆధ్వర్యంలో ఈనెల 18వ తేదీ గోదావరిఖనిలో వైరా ఎమ్మెల్యే విజ్ఞప్తి మేరకు 24వ తేదీ ఖమ్మం జిల్లా వైరాలో నిరుద్యోగుల ఉపాధి కల్పనకు జాబ్ మేళా కార్యక్రమం నిర్వహించారు. ఈ రెండు కార్యక్రమాలు కూడా అందరి ప్రశంసలు అందుకున్నాయి ప్రత్యేకించి నిరుద్యోగులు ఎంతోమంది తమకు ఉపాధి దొరికినందుకు ఎంతగానో సంతోషించారు. ఇదే స్ఫూర్తితో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చొరవతో మణుగూరులో కూడా సింగరేణి ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహిస్తే ఈ ప్రాంత నిరుద్యోగులకు కూడా ఎంతోమంది సింగరేణి నిర్వాసితులకు స్థానికులకు సింగరేణి కార్మికుల పిల్లలకు ఉపాధి దొరికినట్లు అవుతుందనీ ఉన్నత చదువులు చదువుకుని, వృత్తి నైపుణ్యత శిక్షణ పొంది ఉద్యోగాలు దొరకక నిరాశ నిస్పృహలతో ఉన్న నిరుద్యోగ యువతకు ఎంతగానో లబ్ధి చేకూరుతుందని ఆయన అభిప్రాయపడ్డారు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినందుకు ఆయనకు మంగీలాల్ కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఉప్పల శివ రామకృష్ణ, నాగేశ్వరరావు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్ డివిజన్ నూతన ఏసిపి గా పదవీ బాధ్యతలు చేపట్టిన కె. నర్సింలు



తొలిఅడుగు, గజ్వేల్, మే 26 : గజ్వేల్ డివిజన్ నూతన ఏసిపి గా పదవీ బాధ్యతలు చేపట్టిన కె. నర్సింలు, ఈరోజు మర్యాదపూర్వకంగా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్., మేడమ్ గారిని కలసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మేడమ్ గారు అభినందించి గజ్వేల్ డివిజన్ పరిధిలో శాంతి భద్రతలకు పెద్దపీట వేయాలని సూచించారు. మరియు గంజాయి ఇతర మత్తు పదార్థాలపై ప్రత్యేక నిగా ఏర్పాటు చేయాలని సూచించారు. మరియు అసాంఘిక కార్యక్రమాల జరగకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. పిడిఎస్ రైస్, ఇసుక అక్రమ రవాణా జరగకుండా పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. మత్తు పదార్థాల రహిత జిల్లాగా ఏర్పాటు చేయడానికి కృషి చేయాలని సూచించారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ముందస్తు ప్రణాళికలు తయారు చేసుకోవాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. దొంగతనాలు జరగకుండా విజబుల్ పోలీసింగ్ పై దృష్టి సారించాలని తెలిపారు.

ఎసిపి సార్ వ్యక్తిగత వివరాలు

1995 బ్యాచ్, ఎస్ఐగా ఉమ్మడి మహబూబ్ నగర్, జిల్లాలో పనిచేయడం జరిగింది.

సీఐగా సైబరాబాద్, మహబూబ్ నగర్, నల్గొండ జిల్లాలలో పనిచేయడం జరిగింది. ఏసీపీగా ప్రమోషన్ పొంది అచ్చంపేట, వికారాబాద్, హైదరాబాద్ ఇంటలిజెన్స్, విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ హైదరాబాద్ పనిచేస్తూ బదిలీపై గజ్వేల్ ఏసీపీగా పదవీ బాధ్యతలు స్వీకరించారు.

## నూతన మణుగూరు తహసీల్దార్ ను మర్యాద పూర్వకంగా కలిసిన ఆదివాసీ సంక్షేమ పరిషత్ నాయకులు



తొలిఅడుగు, మణుగూరు, మే 26 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ నాయకులు మణుగూరు మండలం నూతన భాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్ గారిని మర్యాద పూర్వకంగా కలిసి పూల గుచ్ఛంతో స్వాగతం పలికి, శాలువాతో ఘనంగా సన్మానం చెయ్యడం జరిగింది. అనంతరం నాయకులు మాట్లాడుతూ, గతంలో మండల పరిధిలో ఉన్న పెండింగ్ సమస్యలను నూతన తహసీల్దార్ కి వివరించారు.అట్టి సమస్య లకు పరిష్కారం చూపాలి ఈ సందర్భంగా తెలియజేసారు. అలాగే ఏజెన్సీ ఏరియా అయినా మణుగూరు మండలంలో ఆదివాసీలకు రక్షణ కవచంగా ఉన్న 1/70 చట్టం, పిసా చట్టం,అమలుకు నోచుకోవడం లేదు అని, 1/70 చట్టాన్ని పిసా చట్టాన్ని పటిష్టంగా అమలు చేసి ఆదివాసీ చట్టాలను కాపాడాలి అని అన్నారు. మండలంలో ప్రభుత్వ భూములు అక్రమణకు గురి కాకుండా కాపాడాలి అని ఇప్పటి వరుకు అక్రమణకు గురి అయినా ప్రభుత్వం భూములు తిరిగి రెవిన్యూ శాఖ వారు స్వాధీనం చేసుకోవాలి అని ప్రభుత్వ భూములుకు రక్షణ కలిపించాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ ద్వారా నూతన తహసీల్దార్ కి వినతి పత్రంతో కోరినారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు జిల్లా నాయకులు వాగుబోయిన శ్రీను, మణుగూరు డివిజన్ ప్రధాన కార్యదర్శి తూర్రం రవి కుమార్, మణుగూరు మండలం అధ్యక్షుడు సోలం హరి శంకర్, ప్రధాన కార్య దర్శి మడి రమేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలి - తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జనగామ జిల్లా





తొలిఅడుగు, జనగామ, మే26 : ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం గత రెండు దశాబ్దాలుగా తెలంగాణ ఉద్యమం ఆవశ్యకతను ప్రజల్లోకి తీసుకువెళ్లి అనేక రకాల ఉద్యమాలను నిర్వహించిన ఉద్యమకారుల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో వాగ్దానం చేసిన విధంగ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలాన్ని లేదా డబల్ బెడ్ రూమ్ ఇల్లు, రాజీవ్ యువ వికాసం తో ఆర్థిక సాయం, గుర్తింపు కార్డులు జారీ చేసి 25 వేల పెన్షన్ అందించాలని కలెక్టర్ కార్యాలయం ప్రజా వాణి లొ జిల్లా అదనపు కలెక్టర్ కు వినతిపత్రం అందించారు ఉద్యమకారులు, కార్యక్రమం లొ తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జనగామ జిల్లా మంతెనమణి కుమార్ పెద్దజు జగదీష్ ఎనుతల సోమేశ్వర్ మద్దోజు గంగ భవాని పండుగ నరేష్ దూసరి శివకృష్ణ నల్ల వినోద్ గండి నాగరాజు వంగ భీమ్ రాజ్ ముక్క స్వామి పాల్గొన్నారు.

## మణుగూరులో ఘనంగా శ్రీ తూలిముత్తి(మేడారం సమ్మక్క కన్నతల్లి)- తూలిడోకిరి - కన్నపురాజు - కొలగుజ్జ - కొంటెలమారి ఆనాల్ పెన్ వేల్పుల జాతర



తొలిఅడుగు, మణుగూరు, మే 26 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో గత రెండు రోజుల నుండి విప్పలసింగారం గ్రామంలో సోడే వారి ఇలవేల్పు– మేడారం సమ్మక్క కన్నతల్లి అయిన శ్రీ తూలిముత్తి– తూలిడోకిరి – కన్నపురాజు – కొలగుజ్జ – కొంటెలమారి ఆనాల్ పెన్ వేల్పుల జాతర ను ఆదివాసీ సంస్కృతి సాంప్రదాయాల నడుమ ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ జాతరను సోడే వంశస్థులు 25 సంవత్సరాల తరువాత తమ గ్రామంలో వేల్పుల జాతర నిర్వహించడం శుభసూచకం మరియు అంతరించిపోతున్న ఆదివాసీ సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షణ మరియు తరువాత తరాలకు అందించడంలో ఇటువంటి వేల్పుల జాతర దోహదం చేస్తుందని సోడే వంశస్థులు తెలిపారు. రెండురోజులు నియమ నిష్ఠలతో జాతరను విజయవంతంగా నిర్వహించి ఇలవేల్పులకు మొక్కులు చెల్లించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సోడే వంశస్థులు మరియు ఆడబిడ్డలు పెద్ద ఎత్తున పాల్గొని సోడే వారి ఇలవేల్పుల జాతర ఘనంగా జరుపుకోవడం జరిగింది.

# మాదిగల అవకాశాలను దోచుకున్న ద్రోహి కడియం శ్రీహరి



తొలిఅడుగు, జనగామ, మే26 : మాదిగల అవకాశాలను దోచుకున్న కడియం శ్రీహరి మాదిగ ఆత్మీయ సమావేశంలో పాల్గొనడం సిగ్గు చేటు డా. రాజయ్య రేవంత్ రెడ్డి అక్కడ నన్ను కోసిన ఒక్క పైసా రాదు, అప్పు కోసం పోతే చెప్పులు ఎత్తుకు పోయె దొంగ లాగా చూస్తున్నారు అని మాట్లాడుతుంటే,ఇక్కడ 800 కోట్లతో అభివృద్ధి చేస్తున్న అని అబద్ధాలతో కడియం శ్రీహరి ప్రజలను మోసం చేస్తున్నాడు కడియం శ్రీహరి కి మాదిగల అస్తిత్వం కోసం మాదిగల ఎదుగుదల కోసం ఒక్క రోజు కూడా పోరాడిన చరిత్ర లేదు ఈ రోజు ఉప ఎన్నికల భయంతో ఎక్కడ మాదిగలందరు ఒకటవుతారో అని,దళితుల మధ్యలో చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తున్నాడు 40 యేళ్లు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయలేదు అని మాట్లాడి,ఈ రోజు నీ బిడ్డ రాజకీయ భవిష్యత్ కోసం అదే కాంగ్రెస్ పార్టీలోకి సిగ్గు లేకుండా పోయావు నేను కాంగ్రెస్ పార్టీ నుండి 2009 లో గెలిచి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పార్టీ సభ్యత్వానికి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి టీఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేస్తే స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలు ఆనాడు 33000 మెజారిటీ తో దీవించారు రాజయ్య నువ్వు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయి,నేను నామినేషన్ కూడా వేయను అని మాట్లాడి ఉప ఎన్నికలు రాగానే మొదట నామినేషన్ వేసిన నీచ చరిత్ర నీది నా రాజకీయ గురువు వైయస్ రాజశేఖరరెడ్డి ,నా రాజకీయ దేవుడు కేసిఆర్ నీ రాజకీయ గురువు ఎవరో చెప్పు,నిన్ను మొదటి సారి ఎమ్మెల్యే చేసిన ఎన్టీఆర్ పై చెప్పులు వేశావు, తరువాత నీకు అనేక పదవులు ఇచ్చిన చంద్రబాబు ను వెన్నుపోటు పొడిచావు,అటు తరువాత నిన్ను ఉప ముఖ్యమంత్రి చేసిన కేసిఆర్ ని మోసం చేశావు 1994 నుండి 2004 వరకు మంత్రిగా ఉన్నప్పుడు మార్కెట్ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు మార్కెట్ శాఖ అధికారులతో కోట్లు విలువ చేసే ఇళ్లు కట్టించుకున్నావు..అటు తరువాత ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో విద్యా శాఖ మంత్రిగా ఉన్నప్పుడు అన్ని జిల్లాల డి ఈ ఓ ల మార్పుకు ఒక్కొకరి దగ్గర 2 కోట్లు తీసుకున్న చరిత్ర, సోషల్ వెల్ఫేర్ మత్రిగా ఉన్నప్పుడు అందులో కూడా అవీనీతే....అప్పుడు వార్త పేపర్లో సగం పేజీలో వచ్చింది 'గోరంత బలరాం కొండంత ఎలా అయ్యాడు' అని బలరాం అంటే కడియం శ్రీహరి బంధువు బలరాం 2 శాతం కడియం శ్రీహరి 8 శాతం కమిషన్లు తీసుకొని బినామీల పేరు మీద విదేశాల్లో ఆస్తులు కుడ పెట్టాడు...ఇవన్నీ కలిపి కల్ నాయక్ అని కడియం శ్రీహరి పై ఒక పుస్తకమే వచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన ఎస్సీ వర్గీకరణ, బీసీ వర్గీకరణ ఆశాస్త్రీయంగా ఉన్నాయి అభివృద్ధి కోసమే పార్టీ మారిన అని చెపుతున్నావు,ఏం అభివృద్ధి చేసావో చర్చకు రమ్మంటే ఉలుకు లేదు పలుకు లేదు నేను డాక్టర్ తాటికొండ రాజయ్య మాదిగ నీకు కడియం శ్రీహరి బైండ్ల అని చెప్పుకునే దమ్ముందా నువ్వెన్ని నాటకాలు చేసిన ప్రజలు నిన్ను నమ్మే పరిస్థితుల్లో లేరు,ఒక మాదిగ బిడ్డగా మాదిగ అస్తిత్వం కోసం పోరాడిన వాడిని,నా నుండి నా మాదిగ సోదరులను దూరం చేయడం నువ్వు పది జన్మలు ఎత్తినా జరగని పని మాదిగల వల్లే నేను ముఖ్యమంత్రి ఆయ్యాను అని మాట్లాడే రేవంత్ రెడ్డి ఇప్పటి వరకు మాదిగల కు చేసింది ఏం లేదని మండిపడ్డారు.

## అద్దంకి వ్యాఖ్యలు అర్థరహితం..

- భద్రాచలం పోగానే రాముడు గుర్తొచ్చాడా?
- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్..



తొలిఅడుగుణ ధర్మపురి, మే 26 : పెగడపెల్లి:సమానత్వం భారత రాజ్యాంగంతోనే సాధ్యమని రాజ్యాంగంలో 70 శాతం హిందూ సనాతన ధర్మాలు ఉన్నాయని పేర్కొన్న ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఎక్కువసార్లు ఒక వర్గం మెప్పు కోసం రాజ్యాంగాన్ని ఎందుకు సవరణ చేశారో ముందుగా సమాధానం చెప్పాలని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి డిమాండ్ చేశారు. కేంద్రంలో ఉన్న బిజెపి రాముడిని దళితులకు దూరం చేస్తుందని చేసిన వ్యాఖ్యలు అర్థరహితమని రాముడు లేదని రామాయణం అంత మిథ్య అని రామసేతు సముద్రంలో ఏర్పడిన ఒక రాయి లాంటిదని సుప్రీంకోర్టులో కేసు వేసి పదుల సంఖ్యలో న్యాయవాదులను మార్చి హిందువుల మనోభావాలతో ఆడుకున్న పార్టీ కాంగ్రెస్ అనే విషయం మరచిపోయి భద్రాచలం పోగానే రాముడి మీద చేసిన అనుచిత వ్యాఖ్యలకు ప్రాయచిత్తం కోసం ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. జైశ్రీరామ్, జైసీతారామ్ అనే నినాదం బిజెపి సొంతం చేసుకుంటుందన్న మాటల్లో నిజం లేదని కాంగ్రెస్ అధిష్టానం ఒకరికొకరు ఎదురుపడ్డప్పుడు జైశ్రీరామ్, జై సీతారామ్ అని పలకరించుకుంటే బీజేపీకి ఎలాంటి అభ్యంతరం లేదని అన్నారు. వంద ఎలుకలను తిన్న పిల్లి తీర్థయాత్రలు చేసినట్టు అద్దంకి దయాకర్ వ్యాఖ్యలు ఉన్నాయని ఏద్దేవా చేశారు. ఈసమావేశంలో బిజెపి మండల అధ్యక్షులు పల్లె మోహన్ రెడ్డి,నాయకులు కొత్తూరి బాబు, కదారి జనార్ధన్, తడగొండ శ్రీనివాస్, లష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు ఉల్లంఘించిన వ్యాపారులకు జైలు శిక్ష




తొలి అడుగు, నిజామాబాద్, మే 26 : నిజామాబాద్ నగరంలోని 1వ టౌన్ పరిధిలో మధ్య రాత్రి వ్యాపార సమయం దాటిన తర్వాత కూడా తమ వ్యాపార కార్యకలాపాలు కొనసాగించిన ఇద్దరికి జైలు శిక్ష విధించినట్లు వన్ టౌన్ ఎస్ఎచ్ఓ రఘుపతి తెలిపారు. నగరంలోని వీక్లీ బజార్ లోని రెయిన్ బో బార్ యజమాని చింతకాయల రాజేందర్, బోధన్ రోడ్డులోని వైష్ణవి టిఫిన్ సెంటర్ యజమాని గుండె రాజు రాత్రి సమయంలో నిర్ణీత సమయం తర్వాత కూడా తమ వ్యాపారాలు కొనసాగించారు. దీంతో వీరిని అరెస్ట్ చేసి స్పెషల్ సెకండ్ క్లాస్ జడ్జి ముందు హాజరు పరిచారు. జడ్జి వీరికి ఒక రోజుల జైలు శిక్ష విధించారు. కోర్టు ఉత్తర్వుల నిమిత్తం వీరిని జైలుకు తరలించారు.

## శ్రీ చైతన్య విద్యాసంస్థల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

తొలి అడుగు, నిజామాబాద్, మే 26 : శ్రీ చైతన్య విద్యాసంస్థల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రఘురాం డిమాండ్ చేశారు. అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో సోమవారం నిజామాబాద్ నగరంలోని కంటేశ్వర్ బైపాస్ రోడ్ లో గల నేషనల్ మార్ట్ వెనుకాల శ్రీ చైతన్య (సీబీఎస్ఈ) పేరుతో విద్యాశాఖ నుండి ఎటువంటి అనుమతి లేకుండా బిల్డింగ్ పూర్తి కాకముందే అడ్మిషన్లు నిర్వహిస్తున్నారని శ్రీ చైతన్య స్కూల్ బిల్డింగ్ ముందట ధర్నా నిర్వహించారు. అనంతరం ప్రజావాణిలో జిల్లా అదనపు కలెక్టర్ కు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి రఘురాం మాట్లాడుతూ నిజామాబాద్ నగరంలోని శ్రీ చైతన్య విద్యాసంస్థకు విద్యాశాఖ నుండి ఎటువంటి అనుమతి లేకుండా బిల్డింగ్ పూర్తి కాకముందే సిబిఎస్సి పేరుతోటి అడ్మిషన్లు నిర్వహిస్తూ విద్యార్థులు తల్లిదండ్రులు మోసం చేస్తూ లక్ష రూపాయల నుండి 1,50,000 వరకు ఫీజు వసూలు చేస్తున్నారని తెలిపారు. దాంతోపాటు 2025 బి26 సంవత్సరానికి సంబంధించి విద్యాశాఖ నుండి అనుమతి లేకపోయినా బ్రోచర్లు ప్రింట్ చేసి అడ్మిషన్లు నిర్వహించారని పేర్కొన్నారు. విద్యాశాఖ అధికారులు శ్రీ చైతన్య విద్యా సంస్థ చర్యలు తీసుకోకుండా యజమాన్యానికి కొమ్ము కాస్తున్నారని విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం పట్ల ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘంగా తీవ్రంగా ఖండిస్తున్నామని, వెంటనే విద్యాశాఖ అధికారులు స్పందించి శ్రీ చైతన్య విద్యాసంస్థల యజమాన్యం పైన క్రిమినల్ కేసు నమోదు చేసి ఆ బిల్డింగ్ సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించకపోతే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గతంలో మాదిరిగా జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షురాలు అంజలి, జిల్లా నాయకులు కుషాల్, కార్తీక్, నవీన్ కృష్ణ ,ప్రదీప్, టోకు, మైపాల్, లక్ష్మణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.




- ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రఘురాం డిమాండ్

## ధాన్యం కొనుగోలు చేయకుంటే ఉద్యమిస్తాం

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేశ్ కులాచారి






తొలి అడుగు, నిజామాబాద్, మే 26 : రైతులు పండించిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయని పక్షంలో ఉద్యమిస్తామని బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేశ్ కులాచారి అన్నారు. మొలకెత్తిని ధాన్యాన్ని ప్రదర్శిస్తూ నాయకులు, రైతులతో కలిసి సోమవారం కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా దినేశ్ మాట్లాడుతూ రైతన్నల బాధలు ప్రభుత్వానికి పట్టవా అని ప్రశ్నించారు. జిల్లాలో ఇప్పటి వరకు 8.60లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించగా, ఇంకా 3లక్షలకు పైగా మెట్రిక్ టన్నుల ధాన్యం రోడ్లపైనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అకాల వర్షానికి ధాన్యం మొలకెత్తుతోందని అన్నారు. "రైతన్న పండించిన మొల్కత్తు వడ్లను తీసుకోకపోవడం వల్ల రైతులు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రభుత్వం చేతులెత్తేయడం మానుకుని, తక్షణమే వడ్లను కొనుగోలు చేయాలి. లేకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం" అని దినేష్ పటేల్ హెచ్చరించారు."వడ్లు పండింది, కానీ అమ్ముకునే ఆశ లేదు. దారి లేదన్న భావనలో ఉన్నాం. ప్రభుత్వానికి గిట్టుబాటు ధర లక్ష్యం కాదు, రైతన్న జీవితం విలువలేనిదా?" అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు నూతుల శ్రీనివాస్ రెడ్డి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతన్ కర్ లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు నాగోల్ల లక్ష్మీనారాయణ, రూరల్ కన్వీనర్ పద్మారెడ్డి, కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి హరీశ్ రెడ్డి, శంకర రెడ్డి, నాయిడి రాజన్న, జనార్ధన్ రెడ్డి, బొబ్బిలి వేణుగోపాల్, గిరి, అమందు విజయ్ కృష్ణ, శివునూరి భాస్కర్, శ్రీధర్ గుప్తా, మఠం పవన్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.


## కరెంటోళ్లపై సంతపూర్ గ్రామస్థుల కస్సుబుస్సు..

- స్పందించని విద్యుత్ సిబ్బంది ఎవరికీ ఫోన్ చేసినా ఫలితం సున్నా..
- సకాలంలో జరగని పునరుద్ధరణ సంతపూర్ గ్రామస్థుల ఆగ్రహం.
- సంతాపూర్ గ్రామానికి లైన్మెన్ లేకా ప్రజలకు, రైతులకు అనేక ఇబ్బందులు..
- బీజేపీ నాయకులు కర్రెడ్ల నరేందర్ రెడ్డి..



తొలి అడుగు, షాద్ నగర్, మే 26 : కేశంపేట మండల పరిధిలో సంతపూర్ గ్రామంలో ఆదివారం ఈదురు గాలులతో కురిసిన ముసురు వర్షానికి పలుచోట్ల విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. ఈ సందర్భంగా సంతపూర్ గ్రామ బీజేపీ నాయకులు కర్రెడ్ల నరేందర్ రెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. సంతాపూర్ గ్రామంలో చాలా రోజులుగా విద్యుత్ లైన్మెన్ లేక కరెంటుతో నానా తంటాలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రాత్రి వేళలో కరెంటు పోతే ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితిలో కాలం వెల్లదిస్తున్నామని అన్నారు.. గ్రామంలో గత కొద్దీ నెలలుగా విద్యుత్ లైన్మెన్ లేకపోవడంతో ప్రజలకు మరియు రైతులకు అనేక ఇబ్బందులు, తిప్పలు ఎదురవుతున్నాయి. ఈ విషయం పై సిబ్బందికి పలుమార్లు చెప్పిన ఫలితం లేకపోయింది. వచ్చేది వర్షాకాలం కావడంతో ముందు ముందు గ్రామంలో ఇబ్బందులు పడే అవకాశం ఉంది కావున విద్యుత్ అధికారులు ఇప్పటికైనా స్పందించి సంతాపూర్ గ్రామానికి వెంటనే లైన్మెన్ ని నియమించి సంతాపూర్ గ్రామాన్ని కరెంట్ కష్టాలు లేకుండా చేయాలని కోరారు..

## ప్రభుత్వం జూనియర్ కళాశాల నిర్మాణానికి 11.0 లక్షలు విరాళం అందించిన దేవశ్రీ ఇస్పత్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ యాజమాన్యం..



తొలి అడుగు, షాద్ నగర్, మే 26 : షాద్ నగర్ పట్టణంలో నిర్మిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణానికి ఫరూఖ్ నగర్ మండలంలోని ఎలికట్ట గ్రామంలో ఉన్న దేవిశ్రీ ఇస్పత్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ ప్రకాష్ గోయంకా11.0 లక్షల రూపాయల విరాళాన్ని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కి అందించారు. ఈ సందర్భంగా కంపెనీ యాజమాని ప్రకాష్ గోయంకా మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో చవివే పేద పిల్లలకు ఉజ్వల భవిష్యత్తుకై నాణ్యమైన విద్య అందించాలానే ఉద్దేశ్యంతో కళాశాల నిర్మించడం గొప్ప విషయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోముల బసప్ప తదితరులు పాల్గొన్నారు..

## వైరా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్...



తొలిఅడుగు, వైరా, మే 26 : వైరాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రైతులకు పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ చేశారు. సందర్భంగా మాలోతు రాందాస్ నాయక్ మాట్లాడుతూ ఇంద్రం రాజ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున రైతులకి 50%తోని పచ్చిరొట్ట విత్తనాలను జీలుగులు జనుములు పిండి పెసర తదితర విత్తనాలను సబ్సిడీ తో రైతులకు కీర్తనలకు పంపిణీ కార్యక్రమం చేసినారు ఈ కార్యక్రమంలో మార్ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి,టౌన్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, కట్ల రంగారావు, సూతకాని జైపాల్, దొడ్డ పుల్లయ్య, రాంపూర్ రోశయ్య,శీలం చంద్రశేఖర్ రెడ్డి,పాణితి శీను, నర్మనేని అశోక్ కట్ల సంతోష్,నాగన్న బోయిన కృష్ణ ఎన్నా ఇక్కడ కోటారెడ్డి, ధర్నా రాజశేఖర్, చింతనపు రాంబాబు పాలేటి నరసింహారావు, శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, సూరంపల్లి రామారావు, మంగీలాల్ రాయల పుల్లయ్య, ఏడుకొండలు కొప్పురావూరు శబరి, చార్లెస్,శంకర్ రాజు, తెల్లూరి విరయ్య, అగ్రికల్చర్ అధికారులు ఏడిఏ కరుణ శ్రీ, ఏవో ముజాఖాన్ ఏఈఓ సైదులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

శనీశ్వర పూజతో అంతా శుభమే

"నీలాంజన సమాభాసం ! రవిపుత్రం యమాగ్రజం! ఛాయా మార్తాండ సంభూతం ! తం నమామి శనైశ్చరమ్" ! భారతీయుల జ్యోతిష శాస్త్రం ప్రకారం 'శనీశ్వరుడు', నవగ్రహాలలో ఒక గ్రహం. సూర్యుడు, చంద్రుడు, ఛాయా గ్రహాలైన రాహువు మరియు కేతువులతో కలిపి గ్రహాలు తొమ్మిది. గగన మండలంలో ఉన్న గ్రహాలకు భూమితో సంబంధం ఉంది. కాబట్టి తొమ్మిది గ్రహాల ప్రభావం భూమి మీద, భూమిపై ఉన్న ప్రతి చరాచర జీవుల పైన, నిర్జీవ, ఝడ, నిర్లిప్త వస్తువుల మీద వుంటుంది. నవగ్రహాలలో ఒకటైన శని గ్రహం ఇందుకు బిన్నం కాదు. శని, శనిగ్రహం, శనేశ్వరుడు, శనీశ్వరుడు, అని పలు నామములతో పిలువబడి, గ్రహ రూపంలో పూజింపబడే 'శని' ఒక గ్రహదేవుడు. వారంలో ఏడవవారం శనివారం. శనికి మంద గమనుడు అని కూడా పేరు. శనై: క్రమతీతి అనగా అతినెమ్మదిగా కదిలేవాడు అని అర్థం. ఒకసారి సూర్యుని చుట్టి రావడానికి శనికి 30 సంవత్సరాలు పడుతుంది. శానైస్కర్య, అసిత, సప్తర్చి, క్రూరదృష్ట, క్రూర లోచనుడు, పంగు పాదుడు, గృధ్ర వాహనుడు మొదలైన పేర్లుకూడా ఉన్నాయి. సంఖ్యలలో 'ఎనిమిది' శనికి ప్రీతికరమయిన సంఖ్య. ఛాయదేవికి పుట్టిన సంతానం శనిదేవుడు. ఆయనకు ఛాయాపుత్రుడు అనే పేరు కూడా ఉంది. జీవుల జాతక చక్రాలపైన తన ప్రభావాన్ని ఎలా చూప బోతున్నాడో అని నిరూపించడానికి ఆయన జననం సూర్య గ్రహణములో జరిగింది. దేవతల్లో శని దేవుడికి విశిష్టమైన స్థానముంది. జీవులు చేసిన తప్పులకు ప్రాయశ్చిత్తం కల్పించి, శిక్షించి, ధర్మాన్ని నిలిపే శని భగవానుడు యమ ధర్మరాజుకు అన్న. యముడు మరణానంతరం దండనలు విధిస్తే, శనిదేవుడు వారి వారి కర్మ ఫలములను బట్టి జీవులు బ్రతికి ఉండగానే హింసించి, యాతనలకు గురిచేసి శిక్షిస్తాడు. శనీశ్వరుడు గోచారస్థితి ఫలితంగా ఏలినాటి శని, అష్టమ శని, అర్ధాష్టమ శని, ప్రభావం పడితే అనేక ఇబ్బందులను కలిగిస్తాడు. హిందూ క్యాలెండర్ ప్రకారం వైశాఖ చతుర్దశి అనంతరం వచ్చే అమవాస్య రోజు శని జయంతి జరుపు కుంటారు. సూర్యదేవుని కుమారుడైన శని.. జ్యోతిష శాస్త్రం ప్రకారం మానవుల జీవితంపై తీవ్ర ప్రభావం చూపిస్తాడు. శనీశ్వరుడిని భక్తి శ్రద్ధలతో కొలిచి ఆయన అనుగ్రహం పొందితే కష్టాలు దూరమై.. అదృష్టం కలిసి వస్తుంది. దుష్టశక్తుల నుంచి మనల్ని మనం కాపాడు కోవడానికి శని దేవున్ని ప్రసన్నం చేసుకోవాలి. అంటే తైలాభిషేకం చేసి శాంతి పూజలు నిర్వహించాలి. బ్రహ్మ వైవర్త పురాణం ప్రకారం, పార్వతీ దేవి, నలుగు పిండి బొమ్మకు ప్రాణం పోసినప్పుడు, వినాయకుడు జన్మించాడు. సకల దేవతలు, నవగ్రహాలు ఆ బాల వినాయకుడిని చూడటానికి వచ్చారు. ఆ ముగ్ధ మోహన బాలుడిని అక్కడకు విచ్చేసిన దేవతలు, మునులు కనులార చూసి, దీవెనలు అందించి, పార్వతీ దేవికి మోదం కలిగించారు. శని భగవానుడు మాత్రం తల ఎత్తి ఆ బాలుని చూడలేదు. అందుకు పార్వతీదేవి కినుక వహించి, తన బిడ్డను చూడమని శనిని ఆదేశించింది. అయినా శని తన దృష్టి, ఆ బాల గణపతి పై సారించలేదు. తన దృష్టి పడితే ఎవరికైనా కష్టాలు తప్పవని ఎంత నచ్చచెప్పినా, మాతృ గర్వంతో శనీశ్వరుడి సదుద్దేశం తెలుసుకో లేక, పార్వతీ దేవి తన కుమారుని చూడమని పదే పదే శనిని ఆదేశించింది. శని తల ఎత్తి చూసిన కారణంగా బాల గణపతి మానవ రూపంలో ఉండే తలను కోల్పోయినాడని బ్రహ్మ వైవర్త తదితరాలు తెలుపు తున్నాయి. శని భగవానుని జన్మ వృత్తాంతం విన్న విక్రమాదిత్యుడు ఆయనను పరిహాసమాడాడట! ఆ పరిహాసాన్ని విన్న శని కోపగ్రస్తుడై విక్రమాదిత్యుని శపించాడట. శనిని కించపరిచే విధంగా మాటలాడి, అవమానించి నందుకు ఫలితంగా విక్రమాదిత్యుడు అనేక కష్టాలు అనుభవించాడు. రాజ్యాన్ని పోగొట్టు కున్నాడు, చేయని దొంగతనపు నింద మోపబడి, పొరుగు రాజుచే కాళ్ళు, చేతులు నరికివేయ బడ్డాడు. చివరికి, విసిగి వేసారి పోయి, బాధలు ఏమాత్రం భరించే ఓపికలేక, నిర్వీర్యుడై, భ్రష్టుడై, చేసేదిలేక, తనను కనికరింపమని శనిదేవుని అత్యంత శ్రద్ధతో, ఆర్తితో, భక్తితో ప్రార్థించగా, విక్రమాదిత్యుని భక్తికి సంతృప్తి చెందిన శనీశ్వరుడు తిరిగి అతని పూర్వ వైభవం ప్రాప్తింప చేసాడు. శని దశ దుష్ప్రభావాలతో బాధపడే వారు, భక్తితో శని దేవునికి నూనె సమర్పిస్తే చెడు ఫలితాలు పోతాయని విశ్వాసం. శని దేవతను ప్రతిబింబించే నల్ల వస్తువులను... నల్ల ధాన్యాలు, నల్ల మినపప్పు, నల్ల నూనెలు, నల్ల ఆవులు, నల్ల బట్టలు, మొదలైనవి దానం చేస్తే చెడు ప్రభావాలు తొలగిపోతాయి. చీమలకు బెల్లాన్ని ఆహారంగా ఇస్తే శని సంతుష్టుడై ఉంటాడు. శని స్తోత్రాన్ని నిత్యం పఠిస్తే భగవంతుడి ఆశీర్వాదాలు పొందుతారు. జీవితంలో క్లిష్టమైన పరిస్థితులు ఎదుర్కొంటోన్న సమయంలో సూర్య దేవుడి కుమారుడైన, శని దేవుడికి పూజ చేస్తే మంచి ఫలితాలుంటాయి. శనివారం ఉపవాసం ఉండి, శనీశ్వరుడి అనుగ్రహం పొందితే అదృష్టం కలిసి వస్తుంది. శని మనిషి చేసిన చెడు కర్మ ఫలితాన్ని తొలగిస్తాడు. జాతక రీత్యా శని పన్నెండవ ఇంట, ఒకటవ ఇంట, రెండవ ఇంట సంచరిస్తున్నప్పుడు, దానిని "ఏలినాటి శని" లేదా "సాడే సాతి" అంటారు. అయితే ఈ సమయంలో శని ఇచ్చే ఫలితం తాత్కాలికంగా చెడు అనిపించినా, అది ఆ వ్యక్తి భవిష్యత్తుకు ఎంతో సహాయ కారిగా ఉంటుంది. పూర్వ జన్మలో చేసిన పాపాల ప్రయత్నాన్ని కష్టాల రూపంలో శని ఈ సమయంలో తొలగిస్తాడు. తద్వారా ఆ వ్యక్తి కి మంచి భవిష్యత్తు కలుగుతుంది. మనం ఎంత కష్టం చేస్తే శని అంతా సంతృప్తి చెందుతాడు. కాబట్టి జాతకంలో కానీ, గోచారంలో కానీ, శని అనుకూలంగా లేని వ్యక్తులు శారీరకంగా కష్ట పడటం, అంటే ఇతరులకు సహాయం చేయడం మొదలైనవి చేస్తే ఆ చెడు ఫలితం తగ్గిపోయి శుభ ఫలితాలను శని ఇస్తాడు.

# భూమిక మృతదేహం అప్పగింతకు నిరాకరణ..

- అబూజ్‌మడ్ ఎన్‌కౌంటర్‌లో మృతిచెందిన మవోయిస్టు భూమిక అలియాస్ వన్నాడ విజయలక్ష్మి..
- మృతదేహాన్ని అప్పగించేందుకు ఆ రాష్ట్ర పోలీసులు నిరాకరించారు.
- భూమిక మృతదేహం అప్పగింతకు నిరాకరణ నారాయణపూర్ ఆస్పత్రికి వెళ్లిన ఆమె తండ్రి, బంధువులు..




తొలిఅడుగు – మే 26 : అబూజ్‌మడ్ ఎన్‌కౌంటర్‌లో మృతిచెందిన మవోయిస్టు భూమిక అలియాస్ వన్నాడ విజయలక్ష్మి (38)మృతదేహాన్ని అప్పగించేందుకు ఆ రాష్ట్ర పోలీసులు నిరాకరించారు. ఆదివారం భూమిక తండ్రి వన్నాడ సాయిలుతో పాటు సమీప బంధువులు ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ జిల్లా ఆస్పత్రికి వెళ్లారు.. అయితే భూమిక మృతదేహం అప్పగింతపై ఉన్నతాధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని పోలీసులు చెప్పారని వారు తెలిపారు. మృతదేహాన్ని సోమవారం అప్పగిస్తారని భావిస్తున్నామని చెప్పారు..

**ప్రభుత్వం చొరవ తీసుకోవాలి..**
**భూమిక కుటుంబ సభ్యులు..**

ఛత్తిస్ ఘడ్ కేశంపేటకు చెందిన విజయలక్ష్మి మృతి చెందిన విషయం తెలిసిందే. ఎన్కొంటర్లో 27 మంది మృత్యువాతపడ్డారు. మృతదేహాల అప్పగింతలో ఆలస్యం అవుతుండడంతో మృతదేహం తమకు అప్పగిస్తారో లేదా అనే ఉత్కంఠ బంధువుల్లో నెలకొంది. ఇప్పటి వరకు కనీసం మృతదేహాలను చూడడానికి కూడా తమను అనుమతించలేదని వారు వాపోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని మృతదేహాలను అప్పగించేందుకు కృషి చేయాలని కుటుంబసభ్యులు కోరుతున్నారు..

# యాదవ చైతన్య వేదిక కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కేశబోయిన అశోక్ యాదవ్ నియామకం..





తొలిఅడుగు, హుజురాబాద్, మే 26 :హుజురాబాద్: హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని బోర్నపల్లి గ్రామానికి చెందిన కేశబోయిన అశోక్ యాదవ్ జిల్లాలో యాదవులు, బి.సి.ల సామాజిక, రాజకీయ చైతన్యం కోసం వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నందున వారి సేవలను గుర్తించి ఆయనను యాదవ చైతన్య వేదిక కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ యాదవ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు గోర్ల అయిలేశ్ యాదవ్ సోమవారం ఉత్తర్వులు జారీ చేసారు. ఈ సందర్భంగా కేశబోయిన అశోక్ యాదవ్ మాట్లాడుతూ నాపై నమ్మకముతో నన్ను యాదవ చైతన్య వేదిక కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు యాదవ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు గొర్ల అయిలేశ్ యాదవ్ కి, ఇందుకు సహకరించిన యాదవ చైతన్య వేదిక కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గొర్ల కొమురయ్య యాదవ్ కి మరియు బాషవేని సమ్మయ్య యాదవ్, పోతరవేన అనీల్ యాదవ్, కేశవేన సంపత్ యాదవ్ లకు కృతజ్ఞతలు తెలియజేస్తూ.. రాష్ట్రంలో యాదవ చైతన్య వేదికను బలోపేతం చేసి యాదవులు, బి.సిల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. బి.సి.లను సంఘటిత పరిచి చట్టసభల్లో బి.సిలకు రిజర్వేషన్ల సాధన కోసం ఉద్యమిస్తామని తెలియజేశారు.

# మెగా జాబ్ మేళా విజయవంతం



తొలిఅడుగు, వైరాణ మే 26 : వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశం... ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ శనివారం నాడు జరిగిన మెగా జాబ్ మేళా విజయవంతం అయిందని అందులో భాగంగా సెవెంత్ నుంచి డిగ్రీ బీటెక్ బి ఫార్మసీ ఐటిఐ ఎం ఫార్మసీ ఇంటర్ డిగ్రీ తదితరు చదువుకున్న నిరుద్యోగులకు ఉపాధి కల్పించే కార్యక్రమంలో భాగంగా 90 కంపెనీలతో మెగా జామ్ మేళా ఏర్పాటు చేశామని దానికి గాను ముఖ్యఅతిథిగా డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క పాల్గొన్నారు ఈ జాబ్ మేళాకు నిరుద్యోగులకి కల్పించిన అవకాశానికి ఆన్లైన్ ద్వారా 9400, ఆఫ్లైన్ ద్వారా 3000 వేల మొత్తం 12400 నిరుద్యోగులు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు శనివారం జరిగిన మెగా జాబ్ మేళాలో హాజరైనాయి 8889 మంది ఇంటర్వ్యూకి హాజరైనారు అందుకు మారుతి విడతగా 2504 కి ఆరోజు విడతగా నియమక పత్రాలు అందజేశారు రెండవ వార్తగా 1540 మంది నియమితులయ్యారు మొత్తం 4040 మందికి నియమకు పట్టడం చేయడం జరిగింది అందుకు ఈ కార్యక్రమం విజయవంతం చేసినందుకు కాంగ్రెస్ నాయకులకు అధికారులకు నియోజకవర్గస్థాయి అధికారులకు గ్రామ అధికారులకు పోలీసువారికి లైన్స్ క్లబ్ వారికి కృతజ్ఞతలు తెలియజేసినారు వచ్చినవారికీ కమిటీ నియమించి వచ్చినా నిరుద్యోగులకు వారి వెంట వచ్చిన తల్లిదండ్రులకు మజ్జిగ, వాటర్, భోజనం వసతి కల్పించినారు ఈ కార్యక్రమంలో మార్ఫడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి,టౌన్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, కట్ల రంగారావు, సూతకాని జైపాల్, దొడ్డ పుల్లయ్య, రాంపూర్ రోశయ్య,శీలం చంద్రశేఖర్ రెడ్డి,పాణితి శీను, నర్మనేని అశోక్ కట్ల సంతోష్,నాగన్న బోయిన కృష్ణ ఎన్నా ఇక్కడ కోటారెడ్డి, ధర్నా రాజశేఖర్, చింతనపు రాంబాబు పాలేటి నరసింహారావు, శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, సూరంపల్లి రామారావు, మంగీలాల్ రాయల పుల్లయ్య, ఏడుకొండలు కొప్పురావూరు శబరి, రావూరి అజయ్, చార్లెస్,శంకర్ రాజు, తెల్లూరి విరయ్య, తదితరులు పాల్గొన్నారు.


# ఎన్ కౌంటర్ లో మృతి చెందిన విజయలక్ష్మి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పజెప్పాలి.

- శవాలను కుటుంబ సభ్యులకు ఇవ్వకపోవడం భారత రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం..
- షాద్ నగర్ లో ప్రజా సంఘాల నాయకుల మీడియా సమావేశం..
- ప్రభుత్వం స్పందించాలని డిమాండ్..
- శవాలకు కూడా హక్కులు ఉంటాయి..
- ఆపరేషన్ కగర్ ను వెంటనే నిలిపివేయాలనీ డిమాండ్..




తొలి అడుగు, షాద్ నగర్, మే 26 : ఈ నెల 21 తేదీన జరిగిన ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం నారాయణపూర్ ఎన్కౌంటర్ లో రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పరిధిలోని కేశంపేట మండలం వేముల్ నర్వ గ్రామానికి చెందిన విజయలక్ష్మి, (భూమిక) మృతదేహంతో పాటు ఎన్కౌంటర్ లో మృతి చెందిన ఆంధ్రప్రదేశ్ తెలంగాణకు సంబంధించిన వారి మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పజెప్పాలని షాద్ నగర్ పట్టణంలో ప్రజాసంఘాలు పౌర హక్కుల నాయకులు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు పౌరహక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి తిరుమలయ్య ప్రజా సంఘాల నాయకులు తెలంగాణ ప్రజా ఫ్రంట్ నాయకులు అర్జునప్ప పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రవీంద్రనాథ్ కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్ నాయక్ తదితరులు మాట్లాడుతూ ఛత్తీస్ ఘడ్ పోలీసులు విజయలక్ష్మి మృతదేహాన్ని బంధుమిత్రులకు అప్ప చెప్పకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఛత్తీస్ ఘడ్ రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు చాలా క్రూరంగా వ్యవహరిస్తున్నాయనీ శవాల పట్ల పాటించాల్సిన కనీస మర్యాదను, బాధ్యతను కూడా పాటించట్లేదని నాలుగు రోజులుగా శవాల కోసం బంధుమిత్రులు హాస్పిటల్ చుట్టూ పడిగాపులు కాస్తూ ఉంటే ఛత్తీస్ ఘడ్ పోలీసులు వారిని అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తూ ఉన్నారు. అంబులెన్స్ డ్రైవర్లను బెదిరిస్తూ వారి వాహనాలను సీజ్ చేస్తామని, వారి లైసెన్సులను రద్దు చేస్తామని బెదిరిస్తూ ఉన్నారు. నిన్న ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఉత్తర్వులు వచ్చిన తర్వాత బాడీలను 24 వ తేదీన ఇస్తాం అంటూ కాలం గడుపుతూ ఒక్కోసారి ఒక్కో కారణం చూపి వాయిదా వేస్తున్నారు. మరోవైపు బంధువులను బెదిరించి ఆంధ్ర, ప్రదేశ్ తెలంగాణలకు శవాలను తీసుకెళ్తే శాంతి భద్రత సమస్య తలెత్తుతుందని కాబట్టి వాటిని ఇక్కడే ఖననం చేసుకోండి అని చెబుతున్నారు. మార్చురీలో ఉన్నటువంటి శవాలు ఏ రకమైన జాగ్రత్తలు తీసుకోనందువల్ల అవి పూర్తిగా కుళ్ళిపోయిన పరిస్థితికి చేరుకున్నాయి. ఇప్పటి వరకూ శవాలను అప్పజెప్తారని వేచి చూసిన బంధుమిత్రులకు నిరాశే ఎదురయింది. శవాలన్నిటిని మార్చురీలో గుట్టగా పడవేసి సిబ్బంది అందరూ ఎవరి దారిన వారు వెళ్లిపోయారు. "మాకు శవాలను అప్పజెప్పండి, హైకోర్టు ఆర్డర్ కూడా ఉంది" అని %్రూ% ని అడిగితే ఆయన హైకోర్టు ఆర్డర్ ను చెత్త కాగితం లాగా పక్కన పడవేసి "ఇక్కడే మృతదేహాలను ఖననం చేసుకోండి" అంతకంటే మార్గం లేదని చెబుతున్నారూ ఇవి అన్నీ ఒక ప్రణాళిక ప్రకారం జరుగుతున్నాయి. ఛత్తీస్ ఘడ్ డీజీపీకి ఢిల్లీ నుంచి హోంశాఖ ఆదేశాలు ఇచ్చి ఉండాలి. డీజీపీ ఆదేశాలతోనే %్రూ% ఇలా వ్యవహరించే అవకాశం ఉంది. ఇలా జరగకుండా %్రూ% ఈ విధంగా వ్యవహరించే ధైర్యం చెయ్యలేదని కావాలనే ఉద్దేశంతో ఇలా ఇబ్బందులకు గురి చెయ్యడం సరైంది కాదని అన్నారు....

# తిన్న తర్వాత నడిస్తే ఇన్ని లాభాలా.?



తొలి అడుగు, ఇలాంటి సాధారణ వ్యాయామం ఎండార్ఫిన్‌లను విడుదల చేస్తుంది. ఇది మానసిక స్థితిని మెరుగుపరిచి ఒత్తిడిని తగ్గిస్తుందని నిపుణులు సూచిస్తున్నారు. తిన్న తర్వాత నడవటం వల్ల నిద్ర నాణ్యతను మెరుగుపరుస్తుంది. కండరాలు, కీళ్లను బలపర్చడంలో చాలా బాగా సహాయపడుతుందని చెబుతున్నారు. భోజనం తర్వాత 10నిమిషాలు వాకింగ్ చేయటం వల్ల రక్త ప్రసరణను పెంచుతుంది. భోజనం చేసిన తర్వాత చాలామంది నిద్రపోతుంటారు..కానీ, ఇది మంచి అలవాటు కాదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. రోజూ భోజనం చేసిన తర్వాత 10 నిమిషాలు నడిస్తే ఆరోగ్య ప్రయోజనాలు మెండుగా ఉన్నాయని అంటున్నారు. భోజనం తర్వాత నడక బరువు తగ్గడానికి సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు. తిన్న వెంటనే నడవడం వల్ల క్యాలరీలు తగ్గిపోతాయి. ఇలా చేయడం వల్ల బరువు పెరగకుండా ఉంటారు.భోజనం తర్వాత 10నిమిషాలు వాకింగ్ చేయటం వల్ల రక్త ప్రసరణను పెంచుతుంది. ఇది గుండెను బలపర్చడమే కాకుండా హృదయ సంబంధ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుందని నిపుణులు చెబుతున్నారు. దీంతో రక్తపోటు, కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. జీర్ణ ఆరోగ్యం కూడా బాగుంటుంది పోషకాలు అందుతాయి. తిన్న తర్వాత నడవడం ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచి రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుందని నిపుణులు సూచిస్తున్నారు. షుగర్ కూడా హఠాత్తుగా పెరగకుండా ఉంటుంది. తిన్న తరువాత వాకింగ్ చేయటం వల్ల ఆహారం కూడా తేలిగ్గా జీర్ణం అయిపోతుంది. రక్త ప్రసరణ కూడా మెరుగవుతుంది. తద్వారా మీ గుండె ఆరోగ్యం కూడా బాగుంటుంది. ఒత్తిడిని దూరం చేస్తుంది. ఇలాంటి సాధారణ వ్యాయామం ఎండార్ఫిన్‌లను విడుదల చేస్తుంది. ఇది మానసిక స్థితిని మెరుగుపరిచి ఒత్తిడిని తగ్గిస్తుందని నిపుణులు సూచిస్తున్నారు. తిన్న తర్వాత నడవటం వల్ల నిద్ర నాణ్యతను మెరుగుపరుస్తుంది. కండరాలు, కీళ్లను బలపర్చడంలో చాలా బాగా సహాయపడుతుందని చెబుతున్నారు.

# చింతపండు వల్ల నిత్య యవ్వనం మీ సొంతం..!



తొలి అడుగు, చింతపండు తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. చింతపండులో విటమిన్ సి, బి, పొటాషియం, మెగ్నీషియం వంటి పోషకాలు, పాలీఫెనాల్స్, ఫ్లేవనాయిడ్లు వంటి సమ్మేళనాలు ఉన్నాయి. అంతేకాదు.. చింతపండులో అధిక మొత్తంలో టార్టారిక్ యాసిడ్, పొటాషియం, ఫైబర్లు ఉన్నాయి. ఇది మలబద్ధకం, కడుపు ఉబ్బరం, అజీర్తి వంటి సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. చింతపండులో పుష్కలంగా ఉండే ఫైబర్ కంటెంట్ శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడానికి సహాయపడుతుంది, గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. చింతపండులోని పొటాషియం రక్తపోటు (బీపీ) స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. హృదయ ఆరోగ్యానికి మరింత తోడ్పడుతుందని నిపుణులు చెబుతున్నారు. చింతపండు చెడు కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్లను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇందులో ఉండే పొటాషియం, సోడియం రక్తపోటును కంట్రోల్ చేయడంలో సహాయపడుతుంది. చింతపండులో పాలీఫెనాల్స్, ఫ్లేవనాయిడ్లు ఆక్సిడేటివ్ ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడతాయి. ఈ యాంటీఆక్సిడెంట్ వృద్ధాప్యం త్వరగా రాకుండా చేస్తుంది. చింతపండులోని విటమిన్ సి, ఇతర యాంటీఆక్సిడెంట్లు తెల్ల రక్తకణాల పనితీరును మెరుగుపరుస్తాయి. దీంతో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. భోజనం తర్వాత రక్తంలో షుగర్ లెవల్స్ ని కంట్రోల్ చేయడంలో చింతపండు సహాయపడుతుంది. చింతపండులోని యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు చర్మ సంరక్షణకు సహాయపడతాయి. ఇందులోని ఆల్ఫా హైడ్రాక్సీ యాసిడ్ చర్మంలోని చనిపోయిన కణాలను తొలగిస్తాయి. కళ్ళను రక్షిస్తుంది. చింతపండులో విటమిన్ ఎ ఉంటుంది. ఇది పొడి కళ్ళు, దురదను తగ్గించడంలో సహాయపడుతుంది. చింతపండులో సమృద్ధిగా ఉండే విటమిన్లు, ఖనిజాలు చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. చింతపండులో ఉన్న విటమిన్ సి అనే శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్, ఫ్రీ రాడికల్స్‌తో పోరాడటానికీ, వృద్ధాప్యం త్వరగా రాకుండా చేసే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది.

# షాంపూతో తలస్నానం చేస్తున్నారా..?



తొలి అడుగు, తలస్నానం చేయడానికి మనం ఎక్కువగా షాంపూలనే వాడుతుంటాం. కానీ కొన్ని సహజ పదార్థాలతో తలస్నానం చేయడం వల్ల జుట్టు ఆరోగ్యంగా, బలంగా తయారవుతుంది. చుండ్రు సమస్యలు కూడా తగ్గుతాయి. షాంపూలతో కలిగే కొన్ని ఇబ్బందులను తగ్గించుకోవడానికి ఈ సహజ పద్ధతులు చాలా బాగా పని చేస్తాయి. షాంపూకు బదులుగా కొన్ని సహజ పదార్థాలు వాడితే మీ జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది. తలస్నానం కోసం ఉసిరి పొడి ఒక మంచి ప్రత్యామ్నాయం. దీనిలో ఉండే గుణాలు తలపై చుండ్రును తగ్గిస్తాయి, జుట్టును బలపరుస్తాయి. ఉసిరి పొడితో తల శుభ్రం చేసుకుంటే జుట్టు ఒత్తుగా, ఆరోగ్యంగా పెరుగుతుంది. దీన్ని కొద్దిగా నీటిలో కలిపి తలపై మర్దనా చేస్తూ స్నానం చేయడం మంచిది. వేప ఆకుల నుంచి తయారైన పొడిలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ గుణాలు ఉంటాయి. వేప పొడితో తలస్నానం చేస్తే చుండ్రు, తల దురద వంటి సమస్యలు తగ్గిపోతాయి. వేప పొడితో తల మర్దనా చేయడం వల్ల తలపై సహజ తేమ అలాగే ఉండి జుట్టు ఆరోగ్యంగా మెరుస్తుంది.కుంకుడు కాయలను కూడా తలస్నానంలో వాడవచ్చు. ఇవి తలపై సహజ నూనెలను కాపాడుతూ జుట్టును, కుదుళ్లను బలంగా చేస్తాయి. కుంకుడు కాయల పేస్ట్ తో తల మర్దనా చేస్తే జుట్టు బలంగా పెరిగి సహజంగా శుభ్రపడుతుంది.మెంతులను రాత్రంతా నీటిలో నానబెట్టి ఉదయం పేస్ట్ చేసి దానితో తలపై మర్దనా చేస్తే జుట్టు కుదుళ్లకు బలం వస్తుంది. మెంతులు జుట్టు రాలడాన్ని తగ్గించి తల చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. కరివేపాకు ఆకులను నీటిలో ఉడకబెట్టి ఆ నీటితో తలస్నానం చేస్తే చుండ్రు తగ్గుతుంది. జుట్టు త్వరగా పెరుగుతుంది. ఇది జుట్టుకు సహజమైన శుభ్రతతో పాటు పోషణను కూడా ఇస్తుంది. యాపిల్ సైడర్ వెనిగర్ తో తల శుభ్రం చేయడం వల్ల తల చర్మం జూ౧ సమతుల్యంగా ఉంటుంది. జుట్టు కుదుళ్లు బలంగా అవుతాయి. దీన్ని నీటితో కలిపి తలపై రాసి కొంత సమయం ఉంచి తర్వాత తడి బట్టతో తుడిస్తే చుండ్రు తగ్గుతుంది. శీకాయను ఉపయోగించి తలస్నానం చేయడం వల్ల జుట్టు చాలా శుభ్రంగా అవుతుంది. శీకాయ తలపై ఉండే మురికిని, జిడ్డును సమర్థవంతంగా తొలగించగలదు. దీంతో జుట్టు మృదువుగా మారుతుంది.ఉసిరి, వేప, శీకాయ పొడులను కలిపి తలపై రుద్దడం వల్ల చుండ్రు తగ్గి జుట్టు బలంగా పెరుగుతుంది. ఈ పొడుల సహజ గుణాలు జుట్టుకు శక్తిని, ఆరోగ్యాన్ని అందిస్తాయి.భృంగరాజ్ ఆయుర్వేద మూలికను తలస్నానంలో షాంపూకు బదులుగా వాడవచ్చు. భృంగరాజ్ వల్ల జుట్టు ఒత్తుగా పెరిగి చుండ్రు సమస్యలు తగ్గుతాయి. జుట్టు తెల్లబడటాన్ని నివారించి జుట్టుకు సహజ బలాన్ని ఇస్తుంది. ఈ సహజ పదార్థాలు తల సంరక్షణలో మంచి ప్రత్యామ్నాయాలు. వీటిని షాంపూకు బదులుగా వాడటం ద్వారా మీ జుట్టుకు కావాల్సిన సహజ తేమ, పోషణ లభిస్తాయి. తరచుగా షాంపూ వాడటం వల్ల కలిగే జుట్టు పొడిబారడం, చుండ్రు వంటి సమస్యలను నివారించవచ్చు. సహజ పద్ధతులను పాటించడం వల్ల జుట్టు ఆరోగ్యంగా ఉండి మంచి మెరుపు వస్తుంది.మీ రోజువారీ తల సంరక్షణలో ఈ సహజ పదార్థాలను చేర్చుకోవడం ద్వారా జుట్టు మరింత బలంగా, అందంగా పెరుగుతుంది. ఈ పద్ధతులను ఉపయోగించి మీ జుట్టుకు సహజమైన ఆరోగ్యాన్ని అందించండి. పై చిట్కాలు ఉపయోగించే ముందు తప్పని సరిగా పాచ్ టెస్ట్ చేయండి. ఈ మిశ్రమాన్ని చేతి వెనుక భాగంలో లేదా చెవి వెనుక భాగంలో చిన్నగా రాసి ఎలాంటి అలర్జీ, దురద రాకపోతే మాత్రమే తలకు వాడాలి.

తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక




## శేఖర్ కమ్ముల నుంచి ఊహించని ట్రాన్స్

తొలి అడుగు, జూన్ 20 విడుదలకు రెడీ అవుతున్న కుబేర టీజర్ ఇవాళ లాంచ్ చేశారు. ఒక్క డైలాగు లేకుండా కేవలం బ్యాక్ గ్రౌండ్ స్కోర్ లో వచ్చే పాటతో నాగార్జున, ధనుష్, జిమ్ సరబ్ లను పరిచయం చేస్తూ విజువల్స్ ని మాత్రమే పొందుపరిచిన వైనం ఆసక్తికరంగా ఉంది. అక్కడక్కడా రష్మిక మందన్నని రివీల్ చేసినప్పటికీ ఆ ముగ్గురితోనే నిమిషంన్నర కంటెంట్ నిండిపోయింది. నాదే నాదే నాదే అంటూ డబ్బు కోసం మనిషి ఎంత దూరమైనా వెళ్తాడు, ఏదైనా చేస్తాడనే అంతర్లీన సందేశంతో శేఖర్ కమ్ముల చేసిన ప్రయత్నం విభిన్నంగా ఉంది. బాలీవుడ్, హాలీవుడ్ స్టైల్ మిక్స్ చేస్తూ దానికి టాలీవుడ్ కోటింగ్ ఇచ్చినట్టుగా ఉంది. బ్యాక్ గ్రౌండ్ లో దేవిశ్రీ ప్రసాద్ సంగీతం వెంటాడేలా ఉంది. ఒక కోటీశ్వరుడు, ఒక ప్రభుత్వ అధికారి, ఒక బిచ్చగాడు. వీళ్ళ మధ్య జరిగే మూడుముక్కలాటే కుబేర. ఒకరితో మరొకరికి సంబంధం లేని వృత్తుల్లో ఉన్న వాళ్ళు ఎలా కలుసుకున్నారనే పాయింట్ వెరైటీగా ఉండనుంది. ధనుష్ ని వెనకుండి నడిపించే పాత్రలో నాగార్జున ప్రాధాన్యత ఏంటో చిన్న క్లూస్ ఇచ్చిన కమ్ముల అంతకన్నా ఎక్కువ కథను గెస్ చేసే అవకాశం ఇవ్వలేదు. ఇంకా ట్రైలర్ బాకీ ఉంది కాబట్టి అప్పటిదాకా వేచి చూడాల్సిందే. మొత్తానికి అంచనాలు రేపడంలో శేఖర్ కమ్ముల సక్సెసయ్యారనే చెప్పాలి. ఇంకో పాతిక రోజుల్లో థియేటర్లకు వస్తున్న కుబేరకు పోటీ పరంగా వారం ముందు పవన్ కళ్యాణ్ హరిహర వీరమల్లు ఉంటుంది. ఒకవేళ దానికి పాజిటివ్ టాక్ వస్తే కాచుకోవడం అంత సులభంగా ఉండదు. కుబేర వచ్చిన వారం తర్వాత కన్నప్ప దిగుతాడు. మంచు విష్ణు చాలా ప్రెస్టీజియస్ గా రిలీజ్ ప్లాన్ చేస్తున్నారు.

## టాలీవుడ్‌లోకి కొత్త అందం.. రెండో సినిమాతోనే పాన్ ఇండియా కేజ్

తొలి అడుగు, టాలీవుడ్ ను కొత్త అందాలు పలకరిస్తున్నాయి. కొత్త హీరోయిన్స్ చాలా మంది తన అందంతో నటనతో ఆకట్టుకుంటున్నారు. అలా టాలీవుడ్ కు పరిచయమైన భామే ప్రీతి ముకుందన్. ఈ చిన్నది ఇటీవలే టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చి మంచి విజయాన్ని అందుకుంది. ఇప్పుడు పాన్ ఇండియా సినిమాలో నటిస్తుంది. ప్రీతి ముకుందన్ టీవీ షోలో నృత్య ప్రదర్శనలలో తన కెరీర్ ను ప్రారంభించింది. ప్రీతి ముకుందన్ మొదటి మ్యూజిక్ ఆల్బమ్ 'ముత్తు ము2' యూట్యూబ్ లో 4.2 మిలియన్లకు పైగా వ్యూస్ సాధించి పేరొందినది. ఆతర్వాత ఈ చిన్నదానికి సినిమా ఆఫర్స్ వచ్చాయి. శ్రీవిష్ణు సరసన 'ఓం భీమ్ బుష్' సినిమాతో హీరోయిన్ గా మారింది. 'ఓం భీమ్ బుష్' చిత్రం విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఈ సినిమాలో ప్రీతి ముకుందన్ అందంతో పాటు అభినయంతోనూ ఆకట్టుకుంది. ఇక ఇప్పుడు కన్నప్ప సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానుంది. కాగా ఈ అమ్మడు సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. మంచు విష్ణు తెరకెక్కిస్తున్న కన్నప్ప సినిమాతో మరోసారి ప్రేక్షకులను కవ్వించనుంది ప్రీతి ముకుందన్మంచు. కన్నప్ప సినిమా పాన్ ఇండియా మూవీగా ప్రేక్షకుల ముందుకు రానుంది. మొన్నామధ్య కన్నప్ప సినిమాలో నెమలి పాత్రలో ప్రీతి ముకుందన్ నటిస్తుందని అనౌన్స్ చేస్తూ ఓ అందమైన పోస్టర్ వదిలారు. సోషల్ మీడియాలో అందాల ఆరబోతతో కుర్రాళ్లకు నిద్రపట్టకుండా చేస్తుంది ఈ చిన్నది. తాజాగా ఈ బ్యూటీ షేర్ చేసిన ఫోటోలు చుస్తే నోరెళ్లబెట్టాల్సిందే.. ఈ ఫొటోలకు కుర్రాళ్ళు రొమాంటిక్ కామెంట్స్ చేస్తున్నారు.



## రావిపూడి దూకుడుకి చిరంజీవి బ్రేకు

తొలి అడుగు, ప్రమోషన్లలో తనకెవరూ సాటిరారనే రీతిలో దూసుకుపోతున్న దర్శకుడు అనిల్ రావిపూడి మెగా 157 విషయంలో అంతకంటే ఎక్కువ స్పీడ్ చూపిస్తున్నాడు. నయనతారతో ఇంట్రో ప్రోమో షూట్ చేయించి తమిళ వర్గాలను సైతం ఆశ్చర్యానికి గురి చేసిన ఈ యంగ్ డైరెక్టర్, ఇటీవలే రెగ్యులర్ షూటింగ్ మొదలైందనే దానికి సూచనగా చిరు కళ్ళమీద క్లాప్ కొట్టిన చిన్న క్లిప్ వదలడం ఫ్యాన్స్ ని సంతోషంలో ముంచెత్తింది. అయితే అనిల్ దూకుడుకి చిరు బ్రేక్ వేశారనే టాక్ అంతర్గతంగా వినిపిస్తోంది. ఇక్కడితో అప్డేట్స్ ఆపేయమని, ఓ రెండు షెడ్యూల్స్ అయ్యాక అప్పుడు మళ్ళీ ప్లాన్ చేసుకోమని మెగా స్టార్ సూచించారట. దీనికి కారణం లేకపోలేదు. మెగా 157 పుణ్యమాని రిలీజ్ కు రెడీగా ఉన్న విశ్వంభర మీద ఫ్యాన్స్ ఆసక్తి తగ్గిపోయే ప్రమాదం ఏర్పడింది. టీజర్ తర్వాత మెగా ఫాంటసీ మూవీ నుంచి ఎలాంటి పబ్లిసిటీ మెటీరియల్ బయటికి రాలేదు. ఇటీవలే కేన్స్ ఫిలిం ఫెస్టివల్ లో నిర్మాత విక్రమ్ రెడ్డి ఏదో బుక్ లాంచ్ చేసి ఫోటోలు పంచుకున్నారు కానీ ఆ పుస్తకంలో ఉన్న రహస్యమేంటో చెప్పలేదు. ఆ మధ్య వచ్చిన రామ రామ లిరికల్ సాంగ్ కు వ్యూస్ అయితే భారీగా ఉన్నాయి కానీ సోషల్ మీడియాలో ఆశించినంత రీచ్ తెచ్చుకోని మాట వాస్తవం. అందుకే వేగం పెంచమని మెగా ఫ్యాన్స్ క్రమం తప్పకుండా డిమాండ్ చేస్తూనే ఉన్నారు. ఇంకోవైపు తమ్ముడు పవన్ కళ్యాణ్ హరిహర వీరమల్లు, ఓజి రెండు రిలీజ్ డేట్లు వచ్చేశాయి. విశ్వంభర మాత్రం అదిగో ఇదిగో అంటూ ఊరించడం తప్ప ఎలాంటి న్యూస్ వదలడం లేదు. ఇంకో స్పెషల్ సాంగ్ షూట్ చేయాల్సి ఉందనే ప్రచారం జరిగింది కానీ ఇప్పుడది ఉంటుందో లేదోననే అనుమానం ఫ్యాన్స్ లో తలెత్తుతోంది.



## అందరినీ మెప్పించే 'యుఫోరియా'



తొలి అడుగు, గుణ హ్యాండ్ మేడ్ ఫిల్మ్స్ బ్యానర్ మీద నీలిమ గుణ నిర్మాణంలో గుణశేఖర్ తెరకెక్కిస్తున్న చిత్రం 'యుఫోరియా'. నూతన నటీనటులతో గుణశేఖర్ ఓ ట్రెండీ టాపిక్ మీద ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రంలో భూమిక చావ్లా, సారా అర్జున్, నాసర్, రోహిత్, విఘ్నేష్ గవిరెడ్డి, లిఖిత యలమంచలి, అడ్డాల పృథ్వీరాజ్, కల్ప లత, సాయి శ్రీనికా రెడ్డి, అశ్రిత వేముగంటి, మాథ్యూ వర్గీస్, ఆదర్శ్ బాలకృష్ణ, రవి ప్రకాష్, నవీనా రెడ్డి, లికిత్ నాయుడు తదితరులు ముఖ్య పాత్రల్ని పోషించారు. శనివారం ఈ చిత్రం నుంచి 'ఫ్లై హై' అంటూ ఫస్ట్ సింగిల్‌ను రిలీజ్ చేశారు. ఈ నేపథ్యంలో ఏఎంబీలోని శరత్ సిటీ మాల్‌లో సాంగ్ లాంచ్ ఈవెంట్ నిర్వహించారు. 'ఫ్లై హై' అంటూ సాగే ఈ పాటను కిట్టు విస్సాప్రగడ రచించారు. కాళ భైరవ అందించిన బాణీ ట్రెండీగా ఉంది. ఇక ఈ పాటను కాళ భైరవ, పృథ్వీ చంద్ర, గాయత్రి నటరాజన్ ఆలపించారు. ఈ పాట పిక్చరైజేషన్ చూస్తుంటే నేటి యూత్, మత్తులో మునగడం, నైట్ అవుట్స్, ఫ్రెండ్స్‌తో చిల్ అవ్వడం వంటి అంశాలను చూపించారు. యూత్‌కు ఇన్‌స్టంట్ కిక్ ఇచ్చేలా ఈ పాటను గుణ శేఖర్ పిక్చరైజ్ చేసినట్టు కనిపిస్తోంది. సాంగ్ లాంచ్ కోసం నిర్వహించిన ఈ కార్యక్రమంలో దర్శకుడు గుణ శేఖర్ మాట్లాడుతూ, 'ఆడియెన్స్ చూపించే ఎనర్జీయే 'యుఫోరియా'. ఇదే ఎనర్జీ సినిమాలోనూ ఉంటుంది. ఈ 'ఫ్లై హై'లానే ఇంకో మూడు పాటలు ఉంటాయి. అన్నీ చాలా డిఫరెంట్‌గా ఉంటాయి. కాళ భైరవ అద్భుతమైన పాటలు ఇచ్చారు. కంప్లీట్ యూత్ ఫుల్ బ్యాక్ డ్రాప్‌తో ఈ మూవీని తీస్తున్నాను' అని తెలిపారు.





## సునీల్ నరైన్ ప్రపంచ రికార్డు..



తొలి అడుగు, ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025లో కోల్‌కతా నైట్ రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ ఆల్ రౌండర్ సునీల్ నరైన్ ప్రపంచ రికార్డు సృష్టించాడు. ఒక జట్టు తరుపు అత్యధిక వికెట్లు పడగొట్టిన బౌలర్ గా అరుదైన ఘనత సాధించాడు. ఆదివారం రాత్రి అరుణ్ జైట్లీ స్టేడియంలో సన్ రైజర్స్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో నరైన్ ఆల్ టైమ్ ౹20 రికార్డు సాధించాడు. అభిషేక్ ను అవుట్ చేయడంతో నరైన్.. ౹20లలో తన 209వ వికెట్‌ను సాధించాడు. దీంతో ఐపిఎల్ లో ఒక జట్టుకు అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ గా రికార్డు సృష్టించాడు. నాటింగ్‌హామ్‌షైర్ తరపున 208 వికెట్లు తీసిన సమిత్ పటేల్‌ను నరైన్ అధిగమించాడు. మరో ఓపెనర్ ట్రావిస్ హెడ్‌ను కూడా పెవిలియన్ పంపిన ఖఖ= ఆల్ రౌండర్ మరో వికెట్ పడగొట్టిన నరైన్ మొత్తం 210 వికెట్లు సాధించాడు. కాగా, నిన్న జరిగిన మ్యాచ్ లో కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టుపై సన్ రైజర్స్ 110 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన హైదరాబాద్ 20 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి 278 పరుగుల భారీ స్కోరు సాధించింది. అనంతరం బ్యాటింగ్ చేసిన కోల్ కతా 168 పరుగులకే ఆలౌటైంది.


## సర్ఫరాజ్‌కు సరైన అవకాశం రాలేదు



తొలి అడుగు, ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లే భారత క్రికెట్ జట్టుని శనివారం బిసిసిఐ ప్రకటించిన విషయం తెలిసిందే. ప్రతిష్టాత్మకమైన ఈ సిరీస్‌కి ముందు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలు రిటైర్‌మెంట్ ప్రకటించారు. తాజాగా ప్రకటించిన జట్టుకి కెప్టెన్సీ పగ్గాలు శుభ్‌మాన్ గిల్‌కు దక్కాయి. వైస్ కెప్టెన్‌గా రిషబ్ పంత్ ఎంపిక అయ్యాడు. దాంతో పాటు కరుణ్ నాయర్, సాయి సుదర్శన్ టెస్ట్ జట్టులో స్థానం దక్కించుకున్నారు. అయితే భారత జట్టులో స్థానం కోసం ఎదురుచూస్తున్న సర్ఫరాజ్ ఖాన్‌కు ఈసారి కూడా నిరాశే ఎదురైంది. గతేడాది ఫిబ్రవరిలో జరిగిన ఫిబ్రవరిలో జరిగిన ఇంగ్లండ్ సిరీస్‌తో టెస్ట్ క్రికెట్‌లోకి ఆరంగేట్రం చేసిన సర్ఫరాజ్.. ఆ తర్వాత బార్డర్–గవాస్కర్ ట్రోఫీ జట్టుకి ఎంపిక అయ్యాడు. కానీ ఒక్క మ్యాచ్ కూడా అతనికి ఆడే అవకాశం రాలేదు. దీంతో ఆడే అవకాశం ఇవ్వకుండా అతనిపై వేటు ఎలా వేస్తారని మాజీ క్రికెటర్ సునీల్ గవాస్కర్ అన్నారు. 'బార్డర్–గవాస్కర్ ట్రోఫీ తర్వాత రెడ్‌బాల్ క్రికెట్ జరగలేదు. రంజీ మ్యాచ్‌లు జరిగినా గాయం కారణంగా సర్ఫరాజ్ ఖాన్ ఆడలేకపోయాడు. దీంతో అతను ఫామ్ నిరూపించుకోవడానికి సరైన అవకాశం దొరకలేదు. నేను గతంలో చూశాను.. జట్టు సిరీస్ ఓడిపోతే.. 13, 14, 15 స్థానాల్లో ఉన్న ఆటగాళ్లపై వేటు పడుతోంది' అని గవాస్కర్ పేర్కొన్నారు.

## ప్లేఆఫ్స్‌కి ముందు పంజాబ్ కింగ్స్‌కు ఊహించని షాక్

తొలి అడుగు, ఇండియన్ ప్రీమియర్ లీగ్ 18వ సీజన్ చివరి దశకు చేరుకుంది. మే 29వ తేదీ నుంచి ప్లేఆఫ్స్ ప్రారంభం కానున్నాయి. ఇప్పటికే, గుజరాత్ టైటాన్స్, పంజాబ్ కింగ్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ముంబై ఇండియన్స్ ప్లేఆఫ్స్‌కి దూసుకెళ్లాయి. దీంతో ఏ జట్లు ఫైనల్స్‌కి వెళ్తాయో.. ఏ జట్టు ట్రోఫీని ముద్దాడుతుందో అని అభిమానుల్లో ఉత్కంఠ నెలకొంది. అయితే ప్లేఆఫ్స్‌కి ముందు పంజాబ్ కింగ్స్ జట్టుకు ఊహించని షాక్ తగిలింది. ఆ జట్టు స్పిన్నర్ యువజేంద్ర చాహల్ గాయపడ్డాడు. గాయం కారణంగా చాహల్ శనివారం ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో కూడా పాల్గొనలేదు. చాహల్‌కు గాయమైన విషయాన్ని అసిస్టెంట్ కోచ్ సునీల్ జోషి ధృవీకరించారు. అయితే అతను ఏ గాయంతో బాధపడుతున్నాడనే విషయాన్ని బయటపెట్టలేదు. "చాహల్ చిన్న గాయంతో బాధపడుతున్నాడు.. అందుకే అతనికి మేము విశ్రాంతిని ఇచ్చాం. అతను మా తదుపరి మ్యాచులకు అందుబాటులో ఉంటాడని ఆశిస్తున్నాం" అని సునీల్ జోషి అన్నారు. ఒక వేళ చాహల్ గాయం కారణంగా పంజాబ్ మిగిలిన మ్యాచ్‌లకు దూరమైతే.. అది ఆ జట్టుకు గట్టి ఎదురుదెబ్బే అని చెప్పుకోవాలి. ఢిల్లీ క్యాపిటల్స్ మ్యాచ్‌లో చాహల్‌కి



బదులు జట్టులోకి వచ్చి ప్రవీణ్ దూబే 1 వికెట్ మాత్రమే తీసి భారీగా పరుగులు సమర్పించుకున్నాడు. చాహల్ ఈ సీజన్‌లో 12 మ్యాచులు ఆడి.. 9.56 ఎకానమీతో 14 వికెట్లు పడగొట్టాడు. ఇక లీగ్ దశలో పంజాబ్ చివరి మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్‌తో మే 26న తలపడనుంది.

## ఈ 4గురు ఆటగాళ్ల దశ తిరిగినట్లే..?



తొలి అడుగు, ఐపీఎల్‌లో గుజరాత్ టైటాన్స్‌కు శుభ్‌మాన్ గిల్ కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. అతని కెప్టెన్సీలో గుజరాత్ జట్టు తరపున అద్భుతమైన ప్రదర్శనతో దూసుకెళ్తోంది. ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించి పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరుకుంది. గుజరాత్‌లో గిల్‌తో పాటు చాలా మంది భారత ఆటగాళ్ళు ఉన్నారు. భారత జట్టు ఇంగ్లాండ్‌తో 5 నెలల టెస్ట్ సిరీస్ ఆడాల్సి ఉంది. ఈ టెస్ట్ సిరీస్ కోసం భారత జట్టును ప్రకటించారు. ఈ కాలంలో, టీం ఇండియా కమాండ్‌ను శుభ్‌మాన్ గిల్‌కు అప్పగించారు. గిల్ కెప్టెన్ కావడంతో, అతని సన్నిహిత ఆటగాళ్లకు కూడా జట్టులో అవకాశం లభించింది. ఒకరు లేదా ఇద్దరు కాదు, నలుగురు ఆటగాళ్లకు చోటు లభించింది. వీళ్లంతా ఇంగ్లాండ్‌కు బయలుదేరుతారు. ఈ సమయంలో ఐపీఎల్ జరుగుతోంది. ఐపీఎల్‌లో గుజరాత్ టైటాన్స్‌కు శుభ్‌మాన్ గిల్ కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. అతని కెప్టెన్సీలో గుజరాత్ జట్టు తరపున అద్భుతమైన ప్రదర్శనతో దూసుకెళ్తోంది. ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించి పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరుకుంది. గుజరాత్‌లో గిల్‌తో పాటు చాలా మంది భారత ఆటగాళ్ళు ఉన్నారు. వీరిలో మహమ్మద్ సిరాజ్, వాషింగ్టన్ సుందర్, ప్రసిద్ధ్ కృష్ణ, సాయి సుదర్శన్ పేర్లు ఉన్నాయి. ఈ నలుగురు ఆటగాళ్ళు ప్రస్తుతం తమ ప్రదర్శనలతో ఆకట్టుకుంటున్నారు. నలుగురు గుజరాత్ టైటాన్స్ ఆటగాళ్ళు భారత టెస్ట్ జట్టులో కూడా చోటు సంపాదించారు. టెస్ట్ జట్టులో చోటు సంపాదించడానికి కారణం వారి ఇటీవలి ఫామ్. సిరాజ్, సుందర్ ఇప్పటికే భారత టెస్ట్ జట్టులో భాగమైన విషయం తెలిసిందే. అయితే, ప్రసిద్ధ్ కృష్ణ బౌలింగ్ కూడా కొంతకాలంగా ఐపీఎల్‌లో ఆకట్టుకుంటోంది. అతని బౌలింగ్ గురించి చెప్పాలంటే, అతను 13 మ్యాచ్‌ల్లో 21 వికెట్లు పడగొట్టాడు. అందుకే సెలెక్టర్లు అతనికి ఇంగ్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో మరోసారి అవకాశం ఇచ్చారు. సాయి సుదర్శన్ గురించి చెప్పాలంటే, అతను ప్రస్తుతం భారత ఆటగాళ్లలో అత్యంత స్థిరంగా పరుగులు సాధించిన ఆటగాడు. శుభ్‌మాన్ గిల్ నాయకత్వంలోని జట్టుకు అతని బ్యాట్ నుంచి నిరంతరం పరుగులు వస్తున్నాయి. సాయి సుదర్శన్ పొట్టి ఫార్మాట్‌లో ఇంత బాగా రాణిస్తుంటే, లాంగ్ ఫార్మాట్‌లో అతని ప్రదర్శన మరింత మెరుగ్గా ఉంటుందని అనుభవజ్ఞులైన ఆటగాళ్ళు, క్రికెట్ నిపుణులు భావిస్తున్నారు. ఎందుకంటే లాంగ్ ఫార్మాట్‌లో అతను ఎక్కువ బంతులు సంధించగలడు. అందుకే భారత సెలెక్టర్లు అతనికి ఇంగ్లాండ్ జట్టులో అవకాశం ఇచ్చారు. అతని ఆటతీరును పరిశీలిస్తే, శుభ్‌మాన్ గిల్ జట్టు తరపున సుదర్శన్ 13 మ్యాచ్‌ల్లో 53 సగటుతో 638 పరుగులు చేశాడు.

## రోహిత్ శర్మకు మరో షాక్ ఇవ్వనున్న గౌతమ్ గంభీర్..?



తొలి అడుగు, గౌతమ్ గంభీర్ వ్యాఖ్యలు రోహిత్ శర్మ అభిమానులకు ఆందోళన కలిగిస్తున్నప్పటికీ, భారత క్రికెట్ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఈ చర్చలు జరగడం సహజం. రాబోయే రోజుల్లో బీసీసీఐ వన్డే కెప్టెన్‌ను కూడా మర్చనుందా లేదా రోహిత్ శర్మనే కొనసాగించనుందా అనేది తెలియాల్సి ఉంది. భారత క్రికెట్‌లో కెప్టెన్సీ మార్పుపై వస్తున్న వార్తలు రోజురోజుకు ఆసక్తికరంగా మారుతున్నాయి. భారత టెస్ట్ క్రికెట్ కెప్టెన్సీకి రోహిత్ శర్మ వీడ్కోలు పలికిన తర్వాత, కొత్త కెప్టెన్ ఎంపికపై తీవ్ర చర్చ జరిగింది. ఈ నేపథ్యంలో, టీమిండియా హెడ్ కోచ్‌గా బాధ్యతలు స్వీకరించిన గౌతమ్ గంభీర్, మూడు ఫార్మాట్లకూ ఒకే కెప్టెన్ ఉండాలని తాను కోరుకుంటున్నట్లు పరోక్షంగా సూచించడం ఇప్పుడు కొత్త చర్చకు దారితీసింది. ఇది రోహిత్ శర్మకు "బ్యాడ్ న్యూస్"గా మారనుందా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కాగా, ఇప్పటికే టెస్ట్ ఫార్మాట్‌కు యంగ్ ప్లేయర్ శుభ్మన్ గిల్‌ను ఎంచుకున్న సంగతి తెలిసిందే. టీ20 ఫార్మాట్‌కు సూర్యకుమార్ యాదవ్ ఉండగా, వన్డే ఫార్మాట్‌కు రోహిత్ శర్మ సారథ్యం వహిస్తున్నాడు. ఒక కోచ్‌గా, మూడు ఫార్మాట్లకూ ఒకే కెప్టెన్‌తో పనిచేయడం చాలా సులువుగా ఉంటుందని గౌతమ్ గంభీర్ అభిప్రాయపడ్డాడు. ఒకే వ్యక్తి నాయకత్వంలో ప్రణాళికలు, వ్యూహాలు రూపొందించడం సమర్థవంతంగా ఉంటుందని ఆయన నొక్కి చెప్పారు. అయితే, ప్రస్తుత క్రికెట్ ప్రపంచంలో, ఏడాది పొడవునా ఒకే ఆటగాడు అన్ని ఫార్మాట్లు ఆడటం, పైగా కెప్టెన్సీ బాధ్యతలను నిర్వర్తించడం అసాధ్యమని కూడా గంభీర్ అంగీకరించారు. 10 నెలల అంతర్జాతీయ క్రికెట్, ఆపై ఐపీఎల్ వంటి టోర్నమెంట్లు ఆటగాళ్లపై తీవ్ర మానసిక, శారీరక ఒత్తిడిని కలిగిస్తాయని ఆయన వివరించారు. ఈ ఒత్తిడిని పంచుకోవడానికి ఇద్దరు కెప్టెన్లు ఉండటం మంచిదని గంభీర్ పేర్కొన్నారు.రోహిత్ శర్మ టెస్ట్ కెప్టెన్సీకి రాజీనామా చేసినప్పటికీ, అతను వన్డే ఫార్మాట్‌లో కెప్టెన్‌గా కొనసాగుతానని స్పష్టం చేశారు. అయితే, గంభీర్ వ్యాఖ్యలు ఇప్పుడు రోహిత్ వన్డే కెప్టెన్సీకి కూడా ముప్పుగా మారగలవన్న చర్చకు దారితీశాయి. ఒకవేళ గంభీర్ మూడు ఫార్మాట్లకూ ఒకే కెప్టెన్ అనే తన సిద్ధాంతాన్ని ముందుకు తీసుకెళ్లాలని భావిస్తే, అప్పుడు రోహిత్ శర్మ స్థానంలో కొత్త కెప్టెన్‌ను నియమించే